epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 232 | మంగళవారం | 25.02.2025



2 లో

## మహా కుంభమేళాలో మన వాళ్లు

- మహా కుంభమేళాలో జనగామ వాసులు
- ఎస్ఆర్ఎస్ టూర్స్ ఆధ్వర్యంలో యాత్ర
- ప్రయాగ్రాజ్‌తో పాటు పలు క్షేత్రాల సందర్శన

**దేశమంతా ప్రయాగ్రాజ్** వైపు పరుగులు తీస్తోంది. గంగా, యమున, సరస్వతీ నందుల సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు తరలి వెళ్తున్న సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్రాజ్‌లో జరిగే ఎలా వెళ్లాలో తెలియని వారికి జనగామకు చెందిన ఎస్ఆర్ఎస్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సదవకాశాన్ని కల్పించగా ఇక్కడి నుంచి పలువురు మహిళలు ప్రయాగ్రాజ్‌కు పయణమయ్యారు. కుంభమేళలో పుణ్యస్నానమాచరించి మొక్కులు చెల్లించారు.



## అధిక ధరలకు అమ్మితే చర్యలు

- ఎరువుల దుకాణాల తనిఖీలో కలెక్టర్ రిజ్వాన్ బాషా

3 లో

## బ్రహ్మోత్సవాలకు రెడీ

- సిద్దులగుట్టలో ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్



3 లో


General News



# మహా కుంభమేళాలో మనవాళ్లు

- ఎస్ఆర్ఎస్ టూర్స్ ఆధ్వర్యంలో యాత్ర
- ప్రయాగ్రాజ్‌తో పాటు పలు క్షేత్రాల సందర్శన

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** దేశమంతా ప్రయాగ్రాజ్ వైపు పరుగులు తీస్తోంది. గంగా, యమున, సరస్వతీ నందుల సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు తరలి వెళ్తున్న సంగతి తెలిసిందే. 45 రోజుల పాటు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్రాజ్‌లో జరిగే ఈ మహా కుంభమేళకు హాజరై జీవితాన్ని ధన్యం చేసుకునేందుకు అందరూ ఆరాటపడుతున్నారు. అక్కడికి ఎలా వెళ్లాలో తెలియని వారికి జనగామకు చెందిన ఎస్ఆర్ఎస్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సదవకాశాన్ని కల్పించగా ఇక్కడి నుంచి పలువురు మహిళలు ప్రయాగ్రాజ్‌కు పయణమయ్యారు. కుంభమేళలో పుణ్యస్నానమాచరించి మొక్కులు చెల్లించారు. ఎస్ఆర్ఎస్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఏసీ స్లీపర్ బస్సు ఏర్పాటు చేయగా జనగామ, బచ్చన్నపేట, హనుమకొండ, హైదరాబాద్ నుంచి 34 మంది మహిళలు ప్రయాగ్రాజ్ యాత్రకు వెళ్లారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకైన మహా కుంభమేళలో పాల్గొని పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ యాత్రలో భాగంగా ప్రయాగ్రాజ్తో పాటు అయోధ్య రామమందిరం, రాంటెక్, మహారాష్ట్రలోని నర్మదా జలపాతాన్ని సందర్శించారు. అలాగే మహారాష్ట్రలో స్వయంభూ వెలసిన అష్టాదశ పీఠాల్లో ఒక శక్తిపీఠమైన పితాంబర్, బాల త్రిపురా సుందరి దేవి అమ్మవార్లను దర్శించుకుని తిరిగి స్వస్థలాలకు క్షేమంగా వచ్చారు. నాలుగు రోజుల పాటు సాగిన ఈ యాత్ర జీవితంలో మరిచిపోలేని అనుభూతి ఇచ్చిందని సదరు మహిళలు తెలిపారు. తమను క్షేమంగా తీసుకువచ్చిన ట్రావెల్స్కు కృతజ్ఞతలు తెలిపారు.









## సురక్షా లెన్స్ మార్ట్ ప్రారంభం

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణం కేంద్రంలోని అంగడి బజారు, వాటార్ ట్యాంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సురక్షా లెన్స్ మార్ట్ మరియు అప్టీకల్స్ ను సోమవారం జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి ఎమ్మెల్యే పల్లా శుభాకాంక్షలు తెలిపారు.



## దొమ్మాటను సందర్శించిన ఎస్సై

**చేర్యాల, మన చౌరాస్తా :** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ.కలిసిమెలిసి ఉండాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి గ్రామస్తులు అంత సహకరించాలని ఎస్సై నిరేష్ అన్నారు. సైబర్ నేరాలపై ప్రజల ప్రమోత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని, గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలను నిర్వహించినట్లయితే మరియు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.



## చీమలపాటి కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రఘునాథపల్లి మండల కేంద్రం చెందిన ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ చీమలపాటి మహేందర్ జి తల్లి దశదినకర్మ సోమవారం జరిగింది. వారి కుటుంబ సభ్యులను ప్రముఖులు పరామర్శించారు. ఆయన తల్లి రాధాబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, యాదగిరిగుట్ట దేవస్థానం ఏవో భాస్కరరావు తో పాటు జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ చందర్ రెడ్డి, రఘునాథ్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి, లింగాజీ, మాజీ సర్పంచులు పోకల శివకుమార్ గుప్తా, మహమ్మద్ భాష్మియా, చీమలపాటి మల్లాజీ, తోటకూర రమేష్ యాదవ్ గ్రామ ప్రముఖులు మినుముల యాదవ రెడ్డి వెంకట్ రెడ్డి, మోహన్ రావు, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, మరకల వెంకట్ రెడ్డి, భానుజీ పరామర్శించిన వారిలో ఉన్నారు.

Local News



# కనీస మద్దతు ధరకే ఎరువులను విక్రయించాలి

- అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు
- స్టాక్ బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** కనీస మద్దతు ధరకే ఎరువులు విక్రయించాలని, అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కావేరి ఫెర్టిలైజర్స్, సాయిరాం ఫెర్టిలైజర్స్, జేకేఎస్ అగ్రిమాల్ లను కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలు, రైతుల కొనుగోలు వివరాల రిజిస్టర్లను తనిఖీ చేసి, రోజువారీ విక్రయాల వివరాల గురించి ఆరా తీశారు. రైతులకు కొనుగోళ్ల బిల్లులను తప్పనిసరిగా అందించాలన్నారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అలాగే కనీస మద్దతు ధరకే ఎరువులను విక్రయించాలని స్పష్టం చేశారు. అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించి, నకిలీ విత్తనాలను అమ్మరాదని, రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. స్టాక్ చేసే గోదామును పరిశీలించి, యూరియా బస్తాలు, ఇతర ఎరువుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టాక్‌కు సంబంధించి వివరాలను బోర్డుపై కచ్చితంగా ప్రదర్శించాలన్నారు. సాయిరాం ఫెర్టిలైజర్స్ లో స్టాక్ డిస్ప్లే బోర్డు లేనందున యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ దుకాణంపై జరిమానా విధించాలని డీఏఓను ఆదేశించారు. అదే విధంగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి, ఎలాంటి ఎరువులను ఉపయోగిస్తున్నారు? అధిక ధరలకు విక్రయిస్తున్నారా? వంటి విషయాలను అడుగగా.. నాణ్యమైన ఎరువులను ఉపయోగిస్తున్నామని, కనీస మద్దతు ధరకే విక్రయిస్తున్నామని రైతులు కలెక్టర్ కు వివరించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, ఏడీ బీనా, ఇతర సంబంధిత అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన సిద్దుల గుట్ట

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వర స్వామి ఆలయంలో నాలుగు రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కోడవటూరు ఈవో చిందం వంశీ, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు రుత్వికం, గంగపూజ, 9 గంటలకు పంచామృత, శతరుద్రభిషేకం, బిల్వార్చన మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు ఏకదశరుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, మంగళహారతి తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు మండలం నుండే కాకుండా చేర్యాల, మద్దూరు, సర్మెట, జనగామ పొరుగు జిల్లాలైన మెదక్, నల్లగొండ, కరీంనగర్ జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ఆలయ చైర్మన్, ధర్మకర్తలు పాటు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల నిర్వహణలో ఇఓ చిందం వంశీ, చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్ రెడ్డి, బి.మల్లారెడ్డి, ఇమ్మడి తిరుపతి రెడ్డి,వల్లాల సత్యనారాయణ,ఇర్ల శివరాములు,సుత్రేమి రామకృష్ణ,మంతపూరి రాములుగౌడ్,బాల బాస్కర్,నేరేల్ల రాజేష్, రావుల బిక్షపతి,కాసిరెడ్డి శ్రీనివాస్,పెలివెల్లి వెంకటయ్య,కిసరి రమేష్ ముదిరాజ్, అర్చకులు ఓం. నమఃశివాయ, ఎం.సంఘ మేశ్వర్, మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది లక్మికాంత రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రోహిత్ సింగ్ ప్రత్యేక పూజలు

సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ ఏర్పాట్లను పర్యవేక్షణ చేసి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంల ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఆర్డివో గోపిరావు, ఏసీపీ చేతన్ నితిన్, ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, తహసీల్దార్ ప్రకాశరావు, సిఐ అబ్బయ్య, ఎస్సై హమీద్ ఉన్నారు.



# ఆలయానికి ఫ్యాన్ల బహూకరణ

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటైన కొడవటూరు సిద్దేశ్వర స్వామికి దేవస్థానానికి పరమ భక్తుడు ఫ్యాన్లను బహూకరించాలని ఆలయ ఈవో చిందం వంశీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. జనగామ జిల్లా జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామానికి చెందిన ఈదులకంటి ఐలయ్య కొడవలూరు సిద్దేశ్వర స్వామికి అపర భక్తుడు అయినందున సిద్దేశ్వర స్వామి దేవాలయానికి 12 ఫ్యాన్లను బహూకరించి ఈవో, చైర్మన్లకు అందించారు. ఈ సందర్భంగా ఈవో, చైర్మన్లు మాట్లాడుతూ సిద్దేశ్వర స్వామి పరమ భక్తుడైన ఈదులకంటి అయిలయ్య స్వామివారికి 12 ఫ్యాన్లు బహుకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



# బుగులు వెంకన్న బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలోని చిల్పూర్ మండల పరిధిలో మార్చ్ 6 నుంచి 14వ తేదీ వరకు చిలుపూర్ గుట్టపై వెలసిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బ్రహ్మోత్సవాల గోడపత్రికలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. అంతకుముందు ఆలయ అర్చకుల మంత్రోచ్ఛరణలతో కలెక్టర్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీ ప్రసన్న, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీపీఓ స్వరూప, డీఎస్సీడీఓ విక్రమ్, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, దేవాలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తులను పూర్తిచేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహసీల్దార్ లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ధరణి పెండింగ్ దరఖాస్తులలోని వివిధ మాడ్యూల్స్ లలోని అంశాలపై మండలాల వారీగా క్షుణ్ణంగా చర్చించి, ఆయా పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కారించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో గోపీరాం, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.





## డ్రగన్ బ్యూటీ..

హీరోయిన్‌గా ఆకట్టుకోవాలంటే యాక్టింగ్ బాగుంటే సరిపోదు, అందం కూడా ఉండాలి. ఈ రెండూ ఉంటే చాలు ఇండస్ట్రీలో తన సత్తా ఏంటో చూపించుకోవచ్చు. అయితే రీసెంట్‌గా విడుదలైన మూవీతో ఓ బ్యూటీ కుర్రకారు కలల రాణిగా ఓ వెలుగు వెలిగిపోతుంది. ఏవరి నోట విన్నా ఇప్పుడు ఆ ముద్దుగుమ్మ పేరే వినిపిస్తుంది. ఇక యూత్ అయితే ఈ బ్యూటీ జపం చేస్తూ ఉండిపోతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. అంతలా తన అందంతో కట్టిపడేసింది ఈ అందాల చిన్నది. ఇంతకీ ఈ బ్యూటీ ఎవరు అనుకుంటున్నారా? లవ్ టుడే ఫేమ్ కోలీవుడ్ దర్శకుడు, హీరో ప్రదీప్ రంగనాథన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈయన తన యాక్టింగ్‌తో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నారు. అయితే ఈయన నటించిన తాజా చిత్రం రిటర్న్ ఆఫ్ ద డ్రాగన్. ఈ మూవీ తమిళంలో డ్రాగన్‌గా రిలీజ్ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి కురిపిస్తుంది. కాగా, తెలుగులో రిటర్న్ ఆఫ్ ద డ్రాగన్‌గా రిలీజై పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తుంది.ఈ మూవీలో అనుపమ పరమేశ్వరన్, లోహర్ కయాదు హీరోయిన్స్ గా నటించారు. డ్రాగన్ మూవీకి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో అందులో నటించిన లోహర్ కయాదుకు కూడా అంతకు మించి ఫేమ్ సంపాదించుకుంది.ఈ సినిమాలో ఈ అమ్మడు తన నటన, అందంతో అందరినీ ఫిదా చేసిందనే చెప్పాలి. ఈ బ్యూటీ 2022లో శ్రీ విష్ణు సరసన అల్లూరి సినిమాలో నటించింది. ఈమూవీ ద్వారా ఈ అమ్మడుకు అంత ఫేమ్ రాలేదు. కానీ డ్రాగన్ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ స్టేస్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ. దీంతో ఈ బ్యూటీని చూసిన ప్రతి ఒక్కరూ స్టార్ మెటీరియల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.సినిమాలోనే తన గ్లామర్‌తో యూత్‌ను కట్టిపడేసిన ఈ ముద్దుగుమ్మ తాజాగా తడి తడి అందాలతో మరోసారి కుర్రకారు గుండెలను పిండేసింది. చీరలో ఒయ్యారంగా.. నీటిలో సందడి చేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

